సాక్షి


మీ నాన్నకు ఇతరులు సాధించిన స్పోర్ట్స్ రికార్డులు మాత్రమే తెలిసేవి.
మీరు పేజీ తిప్పితే చాలు, లోతైన విశ్లేషణలు.



Bharat Matrimony
Eg : 21, Reddy Girl
SEARCH

e-paper
click to download



# లండన్‌లో 'తాల్' బాలల దినోత్సవం



లండన్: భారత ప్రప్రథమ ప్రధాని నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని లండన్ తెలుగు సంఘం(తాల్) ఘనంగా నిర్వహించింది. సౌతాల్‌లోని ఫీదర్‌స్టోన్ హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలకు పిల్లలు, పెద్దలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. తాల్ అధ్యక్షుడు డాక్టర్‌రాములు దాసోజు కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇటీవల లండన్ రైలు ప్రమాదంలో దుర్మరణం పాలయిన తెలుగు విద్యార్థి గోర్లే చంద్రశేఖర్‌కు సంతాపం తెలిపారు. అతడి ఆత్మశాంతి కోసం తాల్ సభ్యులు మౌనం పాటించారు.

అనంతరం జవహార్‌లాల్ నెహ్రూ, భారతదేశం, భారత బాలల గొప్పతనాన్ని తెలుపుతూ తాల్ సభ్యత్వ కార్యదర్శి సంజయ్ చిత్ర ప్రదర్శన ఇచ్చారు. తర్వాత నిర్వహించిన పోటీలో పిల్లలు నెహ్రూ, మహాత్మ గాంధీ, ఇందిర గాంధీ, కృష్ణుడు, గోపిక, రావణుడు, హనుమంతుడు, ఆండాలమ్మ, బడి పంతులమ్మ, లంబాడి వేషధారణలతో అలరించారు. చిన్నారులు ఆలపించిన దేశభక్తి గీతాలు విదేశాల్లో తెలుగుభాష ఉనికిని చాటాయి. పిల్లలు ప్రదర్శించిన పలు రకాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. క్విజ్, ఆటల వారంతా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు చిన్నారులే వ్యాఖ్యాతలుగా వ్యవహరించడం విశేషం.

**More Headlines**